లలితా త్రిపుర సుందరీదేవిగా పెద్దమ్మతల్లి



పాల్వంచ పట్టణం, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పాల్వంచ పెద్దమ్మతల్లి శ్రీలలితా త్రిపురసుందరీదేవి అలంకరణలో భక్తులకు ఆదివారం దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, రుద్ర హోమం నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీ నారాయణస్వామి కల్యాణం జరిపారు. చండీహోమం, లక్ష కుంకుమార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

గజలక్ష్మిగా జగజ్జనని

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా సాగుతున్నాయి. గజలక్ష్మి రూపంలో అమ్మవారు భక్తులకు ఆదివారం దర్శనమిచ్చారు. ఆ రూపంలో సాక్షాత్కరించిన అమ్మను భక్తులు తనివితీరా దర్శించుకున్నారు. కుంకుమార్చనలను సామూహికంగా నిర్వహించి అమ్మ నామాలను పఠించారు. ఈ రూపంలోని అమ్మవారిని ఆరాధిస్తే అధికారం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. మహా సంపద కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. లక్ష్మీ తాయారు అమ్మవారి కోవెలలో అర్చకులు భక్తిశ్రద్ధలతో ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. చిత్రకూట మండపంలో శ్రీరామాయణ పారాయణం చేశారు. సోమవారం ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారని ఈఓ రమాదేవి తెలిపారు. ధనం అంటే కేవలం డబ్బే కాదు.. విద్య, బలం, కీర్తి వంటివన్నీ ధనమే. వాటిని ప్రసాదించే అమ్మే జగజ్జనని అని వివరించారు.





కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం అక్టోబరు 7, 2024


కొత్తగా సార్లొస్తున్నారు!

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే

కొత్త ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నిరీక్షణకు మరికొన్ని రోజుల్లో తెరపడనుంది. ఏళ్లుగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా విద్యార్థుల సామర్థ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయని వివిధ సర్వేలు తేల్చాయి. ఈనేపథ్యంలో డీఎస్సీ-2024 ద్వారా పోస్టుల భర్తీతో కొంత ఉపశమనం కలగనుంది. పోస్టుల భర్తీకి రాష్ట్ర విద్యాశాఖాధికారులు యుద్ధప్రాతిపదికన కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను ఈనెల 2 నుంచి 5 వరకు పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదగా హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నియామక పత్రాలను కొత్త మాస్టార్లు బుధవారం అందుకోనున్నారు.

తీరనున్న ఎస్జీటీల కొరత

పోస్టుల భర్తీ ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరిగే అవకాశాలున్నాయి. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం 1:3 నిష్పత్తి నివేదికను ఆన్‌లైన్‌లో నిక్షిప్తపరిచారు. ఇందులో ఖమ్మం జిల్లాలో 1,336, భద్రాద్రిలో 971 మంది వివరాలు పొందుపరిచారు. డీఎస్సీ పోస్టుల భర్తీతో సింహభాగం సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ)ల కొరత తీరనుంది. ఏకోపాధ్యాయ పాఠశాలలకు ఊరట కలగనుంది. అలాగే ఈ ఏడాదే జిల్లాల వారీగా బదిలీల ప్రక్రియ జూన్‌లో జరిగింది. బదిలీ ఉత్తర్వులు అందుకున్నప్పటికీ చాలాచోట్ల ఉపాధ్యాయుల కొరతతో ఆయా పాఠశాలల బోధనా సిబ్బందిని డీఈఓలు బదిలీ చేయలేదు. కొత్త ఉపాధ్యాయులు అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరికినట్టే.



జిల్లాల వారీగా భర్తీకానున్న పోస్టులు

	ఖమ్మం	భద్రాద్రి
ఎస్ఏలు	176	129
భాషా పండితులు	18	10
పీఈటీలు	10	01
ఎస్జీటీలు	334	268
స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్ఏలు	8	8
స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జీటీలు	29	31

రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో డీఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో ధ్రువపత్రాల పరిశీలనకు పిలిచి వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దిశానిర్దేశం ప్రకారం జిల్లాల వారీగా నియామక ప్రక్రియ కొనసాగుతోంది.

\- వెంకటేశ్వరాచారి, డీఈఓ, భద్రాద్రి కొత్తగూడెం

8 నుంచి ఉపకరణాలకు దివ్యాంగుల ఎంపిక

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం మంగళవారం నుంచి శుక్రవారం వరకు 'ఆర్టిఫిషియల్ లింబ్ మ్యానిఫ్యాక్చరింగ్ కార్పొరేట్ ఆఫ్ ఇండియా' సహకారంతో ఎంపిక శిబిరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆదివారం తెలిపారు. 8న గుండాల మండల పరిషత్తు కార్యాలయంలో, 9న అశ్వారావుపేట ఎంపీడీఓ కార్యాలయంలో, 10న భద్రాచలం ఎంపీడీఓ కార్యాలయంలో, 11న కలెక్టరేట్‌లో శిబిరాలు ఉంటాయని వెల్లడించారు. బ్యాటరీ ట్రై సైకిళ్లు, మామూలు ట్రై సైకిళ్లు, చక్రాల కుర్చీలు, చంక కర్రలు, కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, అంధుల చేతి కర్రల పంపిణీకి అర్హులైన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. దివ్యాంగులు తమ యూడీఐడీ కార్డు, సదరం ధ్రువపత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో హాజరుకావాలని సూచించారు. అదనపు వివరాలకు 63019 81960, 83310 06010, 80966 97365 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆదివారం ప్రకటించారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకోవాలని సూచించారు.

ఖమ్మంలో వేగం.. భద్రాద్రిలో మందగమనం

ఈనాడు డిజిటల్, కొత్తగూడెం, న్యూస్‌టుడే, కొత్తగూడెం కలెక్టరేట్

ప్లాట్లు, లేఅవుట్ అనుమతి లేని స్థలాలను క్రమబద్ధీకరించేందుకు భారాస ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం అవకాశం కల్పించింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. క్రమబద్ధీకరణ చేపట్టే క్రమంలో తలెత్తిన వివిధ సమస్యల వల్ల ప్రక్రియ నిలిచిపోయిన విషయం విదితమే. గతేడాది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఎల్‌ఆర్‌ఎస్ అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది. అక్రమాలకు తావులేకుండా ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తిచేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ ఏడాది ఆగస్టులో కలెక్టర్లను ఆదేశించారు. అధికారులు పరిశీలన ప్రక్రియలో నిమగ్నమైనా ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించటం లేదు.

ఉభయ జిల్లాల్లో..

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ఖమ్మం జిల్లాలో జోరందుకోగా.. భద్రాద్రి జిల్లాలో మందగమనంగా సాగుతోంది. ఖమ్మం కార్పొరేషన్, మున్సిపాలిటీలు, సుడా,



గ్రామపంచాయతీల వారీగా మొత్తం 98,270 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రస్తుతం సుమారు 7,500 దరఖాస్తులు మాత్రమే అధికారుల పరిశీలనలో ఉన్నాయి. భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు పురపాలికల పరిధిలో 9,461 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 3,328 దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. 419 దరఖాస్తులకు అనుమతులివ్వగా 331 దరఖాస్తులను తిరస్కరించారు. 6,133 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చిన వాటిలో 8,779 దరఖాస్తులు పాల్వంచ పురపాలికకు చెందినవి కావటమే గమనార్హం.

మూడు శాఖల సమన్వయంతో..

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పురపాలిక, నీటిపారుదల, రెవెన్యూ శాఖల సమన్వయంతో సాగుతోంది. గతంలో మూడు శాఖలకు సంబంధించిన అధికారులు ఒక్కొక్కరు ఒక్కోసారి పరిశీలనకు వెళ్లేవారు. ప్రస్తుతం మూడు శాఖల అధికారుల ఒకేసారి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించింది. లేఅవుట్లు, ప్లాట్లు శిఖం భూమిలో లేనట్లు నీటిపారుదలశాఖ అధికారులు ఇచ్చే ఎన్‌ఓసీ (నిరభ్యంతర పత్రం) జారీలో జాప్యం జరుగుతోందని యంత్రాంగం చెబుతోంది. అందుకే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది.

ఆసక్తి చూపని దరఖాస్తుదారులు

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు దరఖాస్తుదారులెవరూ ఆసక్తి చూపటం లేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. దీనికి తోడు ఎల్‌ఆర్‌ఎస్ యాప్ మొరాయిస్తుండటం కూడా భద్రాద్రి జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ వేగంగా సాగకపోవటానికి కారణమంటున్నారు. దరఖాస్తు సమయంలో ధ్రువపత్రాలు సరిగ్గా సమర్పించని దరఖాస్తుదారులకు ఉన్నతాధికారుల ఆదేశాలతో మరోసారి అవకాశం ఇచ్చామని తెలిపారు. రోజుకు 20 మంది దరఖాస్తుదారులకు సమాచారమిస్తే కేవలం ఒకరిద్దరు మాత్రమే లేఅవుట్, ప్లాట్ పరిశీలనకు వస్తున్నారని చెబుతున్నారు.

"పాల్వంచ పురపాలిక పరిధిలోనే అత్యధికంగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2,500కుపైగా దరఖాస్తులకు సరైన ధ్రువపత్రాలు లేకపోవటంతో దరఖాస్తుదారులకు మరోసారి అవకాశం కల్పించాం. దరఖాస్తుల ప్రక్రియను సకాలంలో పూర్తిచేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ దరఖాస్తుదారుల నుంచి స్పందన రావటం లేదు."

\- ఢాకునాయక్, పుర కమిషనర్, పాల్వంచ

జేకే ఓసీ విస్తరణపై సానుకూలత..!



ఇల్లెందులోని జేకే ఉపరితల గని

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే

ఇల్లెందు ఏరియాలోని జవహర్ ఖని(జేకే)-5 ఉపరితల గని(ఓసీ)ని విస్తరణ అనుమతులపై సింగరేణి యాజమాన్యానికి కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి సానుకూల సంకేతాలు వచ్చినట్టు సమాచారం. గని విస్తరణ చేపట్టనున్న భూమి క్లియరెన్స్‌కు సంబంధించి దిల్లీలో తాజాగా జరిగిన 'మినిట్స్ ఆఫ్ మీటింగ్'లో ఆ శాఖ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఏరియా అధికార యంత్రాంగం ద్వారా తెలిసింది. ఉపాధి భరోసాపై కార్మిక వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. 'అనుమతులపై సమాచారం అధికారికంగా అందాల్సి ఉంది. కొద్ది రోజుల్లోనే స్టేజ్-1కు సంబంధించి అనుమతులు వచ్చే అవకాశం ఉంది' అని ఏరియా జీఎం జాన్ ఆనంద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ప్రభావిత ప్రాంతాల వారిలో ఆందోళన..

ఉపరితల గని విస్తరణకు గత సంవత్సరం ఏప్రిల్‌లో '24 ఏరియా' మైదానంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అప్పటి ఉన్నతాధికారులతో పాటు ఎమ్మెల్యే హరిప్రియ, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, వివిధ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయాలను తెలియజేశారు. గని విస్తరణ కారణంగా తిలక్‌నగర్, విజయలక్ష్మీనగర్ పంచాయతీల పరిధిలో నివాసాలు కోల్పోయేవారు న్యాయపరంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ వస్తున్నారు. ఓసీ పరిధిలో గుర్తించని పరిసర ప్రాంతాల వారిలోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. గని పేలుళ్లు, ఇతర కార్యకలాపాలతో తమ నివాసాలు సైతం దెబ్బతినడంతో పాటు పర్యావరణ సమస్యలు వస్తాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలకు ఇంకా పరిష్కారం చూపాల్సి ఉంది.

ఆలోచనలకు బీజం వేసేది ప్రశ్నలే..

● 'కథ-2023' పుస్తకావిష్కరణ సభలో వక్తలు

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నైతికత, జీవన విధానం, సామాజిక, రాజకీయ అంశాలను సంకలనం చేసిందే 'కథ-2023' అని ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె.శ్రీనివాస్ అన్నారు. వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్ సంపాదకులుగా రూపొందించిన 15 కథల సంకలనాన్ని ఖమ్మం జడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 2023లో వివిధ మాధ్యమాల ద్వారా ప్రచురితమైన 2,400 కథల్లో 15 కథలను ఎంపిక చేయటం కత్తిమీద సామేనని అభిప్రాయపడ్డారు. ప్రశ్నలతోనే ఆలోచనలు వస్తుంటాయని, వాటిని పరిగణనలోకి తీసుకుంటేనే సమాధానాలు అన్వేషించుకునే అవకాశం లభిస్తుందన్నారు. 'వైతాళికులు' సంకలనంలో జాషువాకు ఎందుకు స్థానం లభించలేదన్న సుదీర్ఘ చర్చ జరిగిందని, వీటిలో సంపాదకులు చేసే కసరత్తు.. అప్పటి పరిస్థితులు, ఆలోచనా ధోరణుల ఆధారంగా ఉంటుందనే విషయాన్ని గుర్తెరగాలన్నారు. 1990 నుంచి ఈ యజ్ఞాన్ని కొనసాగించటం యుద్ధం లాంటిందని అభివర్ణిస్తూనే సంపాదకులను అభినందించారు. సంపాదకుడు వాసిరెడ్డి నవీన్ మాట్లాడుతూ 34ఏళ్లుగా ఎంతోమంది సహకారంతో దీన్ని కొనసాగిస్తున్నామని, 15 కథల ఎంపికలో పడిన కష్టాన్ని వివరించారు. నిర్వాహకుడు రవిమారుత్ మాట్లాడుతూ సాంస్కృతికంగా, రాజకీయ అంశాలతో ఈ సంకలనం కొనసాగటం సాహితీరంగంపై పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు. కథలు రాసిన రచయితలకు పుస్తకాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మువ్వా శ్రీనివాసరావు, శివశంకర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



'కథ-2023' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె.శ్రీనివాస్, చిత్రంలో నిర్వాహకులు జ్యోతి, శ్రీనివాసరావు, రవిమారుత్, శివశంకర్, నవీన్, శివారెడ్డి

గతంతో పోలిస్తే జ్వరాలు తగ్గుముఖం: డీహెచ్

సత్తుపల్లి, న్యూస్‌టుడే: ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతోనే ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా జ్వరాలు తగ్గుముఖం పట్టాయని వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుడు బి.రవీంద్రనాయక్ అన్నారు. సత్తుపల్లిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్‌ఛార్జి డీఎంఅండ్‌హెచ్‌వో వి.సుబ్బారావుతో కలిసి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల గదులకు వెళ్లి రికార్డులను తనిఖీ చేశారు. వార్డులకు వెళ్లి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 15-20 ఏళ్ల క్రితంతో పోలిస్తే వైద్య రంగంలో చాలా మార్పులు వచ్చాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు గొప్పగా ఉన్నాయని చెప్పారు. ఏటా వర్షాకాలంలో వాతావరణ మార్పులతో డెంగీ, మలేరియా, గన్యా, టైఫాయిడ్, స్వైన్‌ఫ్లూ వ్యాపిస్తుంటాయన్నారు. ఈ ఏడాది మే నెల నుంచే వైద్యారోగ్య, పంచాయతీరాజ్, మున్సిపాలిటీల అధికారులతో పలుమార్లు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి చాలా వరకు జ్వరాలను నియంత్రించగలిగామని చెప్పారు. 2019లో ఎక్కువగా డెంగీ కేసులు వచ్చాయని, 2020లో కొవిడ్ కారణంగా జ్వరాలు తగ్గాయని, 2021 నుంచి ఇప్పటివరకు జ్వరాలు తగ్గుముఖం పడుతున్నాయని వివరించారు. మందుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. వైద్య సిబ్బంది ఇటీవల వరద బాధితులకు అద్భుతంగా సేవలందించారన్నారు. కల్లూరు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ టి.సీతారామ్, సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు



ప్రకాశం మైదానంలో తలపడుతున్న ఖమ్మం, మహబూబ్‌నగర్ జట్లు

పాల్వంచ, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడల సమాఖ్య (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. అండర్-17 విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల పది జట్లు పోటీపడుతున్నాయి. పోటీల్లో భాగంగా రెండోరోజు ఆదివారం ఖమ్మం జట్టు మహబూబ్‌నగర్ జట్టుపై గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకుందని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వాసిరెడ్డి నరేశ్ కుమార్ తెలిపారు. వరంగల్ జట్టుపై రంగారెడ్డి జిల్లా జట్టు గెలుపొందిందన్నారు. రంగారెడ్డి, మెదక్ జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసిందని తెలిపారు. సెమీస్‌కు చేరిన వాటిలో రంగారెడ్డి, మెదక్, ఖమ్మం, నల్గొండ జట్లు ఉన్నాయి.

కిన్నెరసానిలో పర్యాటకుల సందడి



బోటులో పర్యటిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి తదితరులు

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: దసరా సెలవుల్లో కిన్నెరసాని పర్యాటకం కిటకిటలాడింది. 553 మంది పర్యాటకులు సందర్శించారు. వీరిలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వచ్చారు. బోటులో షికార్లు చేశారు. బోటులో ఆదాయం రూ.15వేలు రాగా, టోల్‌గేటు ఆదాయం రూ.19,010 వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కిన్నెరసాని రిజర్వాయరును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి కుటుంబ సభ్యులతో ఆదివారం సందర్శించారు. కిన్నెరసాని ప్రకృతి అందాలను వీక్షించారు. బోటులో పర్యటించారు. కిన్నెరసాని విశిష్టతను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈఎస్ఐ డిస్పెన్సరీని సందర్శించిన ముఖ్య కార్యదర్శి

బూర్గంపాడు, న్యూస్‌టుడే: బూర్గంపాడు మండలం సారపాకలోని ఈఎస్ఐ డిస్పెన్సరీని లేబర్, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్ ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్ ఆదివారం సందర్శించారు. ఆసుపత్రిలో దస్త్రాలు పరిశీలించి ఈఎస్ఐ పరిధిలోని కార్మికులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఔషధ నిల్వలను పరిశీలించారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ కార్మికులకు సత్వరం వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతం సారపాకలో ఈఎస్ఐ ఆధ్వర్యంలో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించి వెంటిలేటర్ సదుపాయం కలిగిన అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని కోరుతూ ఐటీసీ గుర్తింపు కార్మిక సంఘం టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈఎస్ఐ జేడీ హేమలత, లేబర్ జాయింట్ కమిషనర్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ షరీఫుద్దీన్, ఈఎస్ఐ వైద్యాధికారి డా.చందు, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, గాదె రామకోటిరెడ్డి, యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు, వీరన్న పాల్గొన్నారు.



వైద్యులు, సిబ్బందితో సంజయ్‌కుమార్

దశ తిరిగేనా.. ప్రతిపాదనలతో సరిపెడతారా?

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే

దశాబ్దాల క్రితం నిర్మించిన కొత్తగూడెం ప్రయాణ ప్రాంగణం దశ మారుతుందనే ఆశలు చిగురిస్తున్నాయి. అసౌకర్యాలు తిష్ఠ వేయడంతో ఇక్కడికి వచ్చే ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. డిపో కార్మికులు సైతం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండులో మరుగుదొడ్ల కనీసం సౌకర్యవంతంగా లేకపోవడం బాధాకరం. ఓ వైపు ఏళ్లనాటి ప్రధాన భవనం వర్షాలకు కురుస్తోంది. ఈ క్రమంలో నూతన భవనం నిర్మించాలనే ప్రతిపాదనలు తెరకెక్కుతున్నాయి. ఇవి కార్యరూపం దాల్చాలన్నది ప్రయాణికుల కోరిక.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇటీవల బస్టాండును ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండు భవనానికి మరమ్మతులు చేసుకుంటూ పోతే నిధులు వృథా తప్ప ఉపయోగం ఉండదని భావించారు. నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్టీసీ సివిల్ అధికారులతో నేరుగా మాట్లాడారు. సెప్టెంబర్ 18న ప్రయాణ ప్రాంగణాన్ని కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ పరిశీలించారు. బస్టాండు భవనం పునరుద్ధరణతో పాటు ఆవరణలో పార్కు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ నేపథ్యంలో బస్టాండు దశ మారుతుందా..? అనే ఆశలు చిగురించాయి. జిల్లా కేంద్రంలో బస్టాండును నూతనంగా నిర్మించి అభివృద్ధి చేస్తే ప్రయాణికుల సమస్యలు సమసిపోతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు



స్లాబ్ పెచ్చులూడిన వైనం

రోజుకు 20వేల మందికిపైగా రాకపోకలు

నిత్యం 20 వేల మందికి పైగా ప్రయాణికులు 'గూడెం' నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. దాదాపు రూ.15 లక్షల వరకు రోజువారీ ఆదాయం లభిస్తోంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి వందల సంఖ్యలో సర్వీసులు వస్తుండటంతో బస్టాండు కళకళలాడుతుంది. కానీ నిర్వహణ సరిగా లేక పరిసరాలు కళావిహీనంగా మారుతున్నాయి. వర్షం వస్తే భవనం అంతా కురుస్తోంది. మరుగుదొడ్లు ఏ మూలకు చాలడం లేదు. ఈ నేపథ్యంలో నాలుగు నెలల క్రితం ఆర్టీసీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు భవనాన్ని పరిశీలించారు. ఆ తర్వాత పలుమార్లు సందర్శనకు వచ్చారు. ప్రస్తుత భవనంపై మరో కట్టడానికి ఆస్కారం ఉంటుందా? దీనివల్ల వర్షపు నీరు కురవకుండా తాత్కాలికంగా పరిష్కారం చూపొచ్చా? అనే విషయాన్ని పరిశీలించారు. మరో అంతస్తు నిర్మాణం చేపట్టడానికి భవనం పటిష్ఠంగానే ఉందని నిపుణుల కమిటీ సైతం నిర్ధారించింది. అందుకోసం పురపాలిక నిధుల నుంచి రూ.60 లక్షలు వెచ్చించాలని అధికారులు సూచించారు. ఇదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ వేర్వేరుగా ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలించి ప్రతిపాదనలు కోరారు. తాత్కాలిక మరమ్మతుల కన్నా.. నూతన ప్రయాణాన్ని అన్ని సదుపాయాలతో నిర్మిస్తే జిల్లా కేంద్రానికి సౌకర్యంగా ఉంటుందనే డిమాండ్ వినిపిస్తోంది. ఉన్నతాధికారులు సత్వరం స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, పురవాసులు కోరుతున్నారు.

★ 'ఆర్టీసీ సివిల్ విభాగం అధికారుల ఆధ్వర్యంలో భవన పునరుద్ధరణ ప్రతిపాదనలు సిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఎమ్మెల్యే, కలెక్టర్ కోరితే నివేదికలు అందజేస్తాం' అని డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

నమూనా ప్రకటన
బహిరంగ ప్రకటన
ఇందుమూలంగా అందరికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింటుయగు శ్రీ..................వీరు ....నివాసంగా శ్రీ......................వారికి చెందినటువంటి గృహము ఇంటినెం. మరియు ఖాళీ జాగా, ఈ క్రింది హద్దులు గల ఉత్తరం: ఇతరుల ఖాళీ జాగా, దక్షిణం: 20 ఫీట్ల రోడ్డు, తూర్పు: ఇతరుల ఖాళీ జాగా, పడమట:..................గారి ఇల్లు, పట్టణంలో గల దానిని కొనడానికి అగ్రిమెంటు కుదుర్చుకున్నారు. మరియు అడ్వాన్సు కూడా ఇచ్చియున్నారు. ఇట్టి విషయంగా ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల వారం రోజులలోగా సాక్ష్యములతో సహా నన్ను సంప్రదించగలరు. ఆ తరువాత వచ్చే ఎటువంటి క్లయిమ్‌లు నా క్లయింటును బైండు చేయజాలవు.
సం/-
అడ్వకేట్
విజ్ఞతగల నిర్ణయం వివాదాలకు అతీతం



లక్షల విలువైన స్థిరాస్తిని కొనేముందు సరైన నిర్ణయం తీసుకోవడం అవసరం.
'ఈనాడు'లో బహిరంగ ప్రకటన ఇవ్వడం ఎంతో సులభం.
ప్రకటనలపై 25% డిస్కౌంట్
GST 5% అదనం
వివరాలకు సంప్రదించండి:
ఖమ్మం: 8008510764, 8008709925, 8008709924
కొత్తగూడెం: 8008709920, సత్తుపల్లి: 8008001776
భద్రాచలం, మధిర, ఇల్లెందు: 8008510764

(c) eenadu

సింగరేణిలో

కాగిత రహిత సేవలకు శ్రీకారం

కొత్తగూడెం సింగరేణి, న్యూస్‌టుడే



నూతనంగా ఏర్పాటైన జీఎం కార్యాలయం

పర్యావరణ హితానికి సింగరేణి పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఉపరితల గనుల కోసం అడవులను తొలగిస్తూ, భూగర్భంలో ఉత్పత్తిని వెలికితీస్తూ అనివార్యంగా పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్న ఆ సంస్థ.. మరోవైపు సాధ్యమైనంత మేర పచ్చదనం పెంపు, కాలుష్య నివారణ చర్యలు చేపడుతోంది. మురుగు నీటిశుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసింది. పర్యావరణ హిత చర్యల్లో భాగంగా 'కాగిత రహిత సేవలు' తాజాగా నాంది పలికింది. ఇందులో భాగంగా కొత్తగూడెంలో ఏరియా జీఎం కార్యాలయంలో తొలిసారిగా ఈ 'సేవలను' ప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. ప్రత్యేకంగా 'శాప్' తదితర సాఫ్ట్‌వేర్లను అభివృద్ధిపరుస్తున్న యాజమాన్యం ఉద్యోగులకు శిక్షణ ఇస్తోంది.

ఏయే సేవలు?

- ★ కార్యాలయానికి వచ్చే ఉత్తర్వులు, సర్క్యులర్లు, నోట్‌ఫైల్స్
- ★ ఇక్కడి నుంచి ఇతర కార్యాలయాలు, అధికారులకు వెళ్లే ప్రతిపాదనలు, అభ్యర్థనలు
- ★ వివిధ విభాగాలకు ఇకపై కాగితపు ఫైల్స్ రావు. టేబుల్స్‌పై దస్త్రాలు కనిపించవు. కేవలం ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతాయి.
- ★ ఇందుకోసం అధికారులు, సిబ్బంది తహసీల్దార్ తరహాలో డిజిటల్ సంతకాలు వాడతారు.

మొదటి కార్యాలయం ఇదే..

కొత్తగూడెంలో రూ.2 కోట్లతో కొత్తగా ఏరియా జీఎం కార్యాలయం నిర్మించారు. ఏరియా పరిధిలోని అన్ని కార్యాలయాలు, గనులు దీనికి అనుసంధానమై ఉంటాయి. ఎలాంటి సమాచార లోపం లేకుండా పనులు కొనసాగించే ఉద్దేశంతో డిజిటలైజ్ కార్యాలయంగా తీర్చిదిద్దుతున్నారు. ఉద్యోగుల హాజరు నుంచి జీఎం స్థాయి అధికారి వరకు జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే. కాగితం ముక్కతో పని లేకుండా నిర్వహిస్తారు. దీంతో ఎక్కడ ఏం జరుగుతుందో జీఎం కార్యాలయం నుంచి క్షణాల్లో పర్యవేక్షించే వెసులుబాటు ఉంటుంది. సమాచార జాప్యం, లోపం వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల్లో ఈ విధానాన్ని ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది. సింగరేణిలో మాత్రం ఈ ఘనతను ఏరియా జీఎం కార్యాలయం తొలిసారి దక్కించుకోనుంది. మరి కొద్ది రోజుల్లోనే ఈ కార్యాలయం అందుబాటులోకి రానుంది.

'మారుతున్న కాలంతో పాటు సింగరేణిలోనూ కాగిత రహిత సేవలు, డిజిటలైజ్ కార్యాలయాల్ని అందుబాటులోకి తేనున్నారు. సంస్థ సీఎండీ బలరాం, డైరెక్టర్లు ఈ విషయంలో పట్టుదలతో ఉన్నారు. కొత్త కార్యాలయంలోని టేబుల్స్‌పై కుప్పలుగా ఫైళ్లు పేరుకుపోయే పరిస్థితి, సిబ్బంది హడావుడి వంటివి కనిపించవు. డిజిటలీకరణతో పనుల్లో వేగం పుంజుకోనుంది' అని ఏరియా జీఎం షాలేమురాజు 'న్యూస్‌టుడే'తో అన్నారు.

గన్యా నొప్పులు.. బాధితుల తిప్పలు

➡ వైరా నియోజకవర్గంలోని ఓ గ్రామానికి చెందిన రైతు రామారావుకు ఇటీవల జ్వరం వచ్చి తగ్గిపోయింది. ఆరోగ్యం కుదుటపడే సమయంలో కాళ్లు, చేతులు, కీళ్లలో నొప్పులు మొదలయ్యాయి. ఖమ్మం సర్వజనాసుపత్రి వైద్యులను సంప్రదించగా గన్యా సోకినట్లు నిర్ధారించారు. బాధితుడు పని చేయలేక మంచంపట్టి నెల రోజుల పాటు ఒంటి నొప్పులతో బాధపడ్డారు.




ఓపీ వద్ద జ్వర పీడితులు

➡ చింతకాని మండలానికి చెందిన భద్రమ్మ అకస్మాత్తుగా అలసటకు గురైంది. జ్వరం, తలనొప్పి, నీరసం తదితర సమస్యలతో బాధపడింది. ఆస్పత్రి వైద్యులను కలిసిన తర్వాత చికిత్స అందించారు. జ్వరం తగ్గిపోయి మళ్లీ వచ్చింది. రెండోసారి మూడు రోజుల్లో కోలుకుంది. ఆ తర్వాత ఒళ్లు నొప్పులు ప్రారంభమయ్యాయి. నొప్పులు భరించలేక కాలు కదపలేని స్థితిలో వైద్యులను సంప్రదించింది.

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే

సాధారణ జ్వరంలా ప్రారంభమై తీవ్రమైన కీళ్ల నొప్పులు వస్తున్నాయి. వైద్య పరీక్షలు చేయించుకుంటే ఏమీ లేదని రిపోర్టు వస్తుంది. ఒంటిపై దద్దుర్లు, నీరసం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. వారం తర్వాత జ్వరం తగ్గుముఖం పడుతోంది. కానీ నెలరోజులకు మళ్లీ కీళ్లనొప్పులు మొదలవుతున్నాయి. పాదాలు, చీలమండలు, మోకాళ్లు, చేతి వేళ్ల నొప్పులు వస్తున్నాయి. వైద్యులను సంప్రదిస్తే వైరల్ జ్వరాలని చెబుతున్నారు. ఇదీ జిల్లాలో నెలకొన్న పరిస్థితి. గన్యా, ఆల్ఫా, హెపటైటిస్-బి, సీ, పార్వో వంటి వైరస్‌లు తీవ్రమైన కీళ్ల నొప్పులకు దారి తీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. వారం నుంచి నెలపాటు నొప్పులు బాధిస్తున్నాయి. తనవద్దకు వచ్చే ప్రతి ఇద్దరు బాధితుల్లో ఒకరు ఇదే సమస్యతో వస్తున్నారని ఓ ప్రముఖ వైద్యుడు చెప్పడం గమనార్హం. మూడు వారాల నుంచి నెలకు పైగా బాధపడుతున్నవారు ఉన్నారు. బాధితుల్లో శక్తి తగ్గిపోవడం, అలసట, తలనొప్పి లక్షణాలు కనిపిస్తున్నాయి. నొప్పులతో రోజువారీ కార్యాల్లో ఆటంకం ఏర్పడుతోందని బాధితులు వాపోతున్నారు. నిర్ధారణ పరీక్షల్లో గన్యా పాజిటివ్‌లు అంతగా ఉండటం లేదు. వైద్యులు వైరల్ జ్వరాల వల్ల నొప్పులు ఉంటున్నాయని అని అంటున్నారు. దోమకాటు వైరస్ కారణమని చెబుతున్నారు.



దోమకాటు వ్యాధులు ఇలా (జనవరి నుంచి ఇప్పటి వరకు)..

పరీక్షలు	28260
డెంగీ	513
పరీక్షలు	4486
చికున్ గన్యా	15
పరీక్షలు	91220
మలేరియా	0

వైరల్ జ్వరాలకు సరైన ఔషధాలు లేవు



డాక్టర్ రాజీవ్
జనరల్ మెడిసిన్(హెచ్‌ఓడీ)

జ్వర లక్షణాలతో ఎక్కువ మంది ఆస్పత్రికి వస్తున్నారు. వైరస్ కారణంగా బాధితులకు కీళ్లు, ఒళ్లు నొప్పులు ఉంటున్నాయి. ఎలాంటి భయం అవసరం లేదు. నెల రోజుల్లో నొప్పులు తగ్గిపోతాయి. దోమకాటు వల్ల గన్యా జ్వరం సోకుతుంది. పీసీఆర్ పరీక్షలతో వ్యాధిని నిర్ధారించవచ్చు. సర్వజనాసుపత్రిలో పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి నిర్మూలనకు స్పష్టమైన యాంటీబయాటిక్స్ లేవు. నిరంతర వైద్య పర్యవేక్షణే ముఖ్యం. విశ్రాంతి తీసుకుంటూ లక్షణాల ఆధారంగా మందులు వాడాలి. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాల సమతుల ఆహారం తీసుకోవాలి. ఆహారం తినలేక ఇబ్బంది పడితే ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

రాములోరికి అభిషేక మహోత్సవం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం రామాలయం పరిసరాలు ఆదివారం కిక్కిరిసిపోయాయి. మూలవిరాట్‌కు అర్చకులు సుప్రభాతం పలికి ఆరాధించి నామార్చన చేశారు. అభిషేక మహోత్సవం కనులకు పండుగ చేసింది. ఈ వేడుక సాగుతున్నంతసేపు జైశ్రీరాం అంటూ భక్తులు నీరాజనాలు పలికారు. బంగారు పుష్పార్చన అలరించింది. భద్రాద్రి దర్శనం పరమ పావనమని సుభాషించారు. గోత్ర నామాలను చదివారు. కల్యాణ క్రతువు గురించి వివరిస్తు సీతమ్మకు యోక్త్రధారణ రామయ్యకు యజ్ఞోపవీత ధారణ కొనసాగించారు. మాంగల్య ధారణ తన్మయత్వంలో నింపగా తలంబ్రాల వేడుక భక్తిభావాలను పంచింది. భక్తులు ప్రధాన ఆలయంతో పాటు అనుబంధంగా ఉన్న ఆంజనేయుణ్ని లక్ష్మీతాయారు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సోమవారం ముత్తంగి రూపంలో రాముల వారి దర్శనం ఉంటుందని వైదిక పెద్దలు తెలిపారు.



భద్రాద్రి డీహెచ్‌ఎస్‌ఓగా శ్రీనివాసరావు

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిగా ఆర్. శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన కరీంనగర్ జిల్లా డీహెచ్‌ఎస్‌ఓగా పని చేస్తున్నారు. గతంలో భద్రాద్రి జిల్లా అధికారిగా పని చేసిన సూర్యనారాయణ ఏసీబీకి చిక్కి సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో శ్రీనివాసరావును రాష్ట్ర సంచాలకుడు బదిలీ చేశారు. గతంలో ఈయన ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారిగా పని చేశారు. కామారెడ్డి జిల్లా అధికారిగా పని చేస్తున్న పి.కమలాకర్‌రెడ్డిని శ్రీనివాసరావు స్థానంలో కరీంనగర్ జిల్లా అధికారిగా నియమించారు. రాష్ట్రంలోనే ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం అధికంగా ఉండటం, అలాగే రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, సహకార, మార్కెటింగ్, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లా కావటంతో జిల్లా అధికారి పోస్టును వెంటనే భర్తీ చేశారు.

EENADU Classifieds

PEOPLE CARE

OLD AGE HOME

ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

REAL ESTATE

FLAT FOR SALE

HMDA Medipally Dmart B/S, Flats 1150 to 1550, 1700 Sft, Ready to occupy & 180 Sqy, G+3+ Pent, 80 & 60 Sq.Y. Houses Sale. 9985191111.

PLOT FOR SALE

దసరా ఆఫర్: ఫ్రీ రిజిస్ట్రేషన్, హైదరాబాద్‌లో HMDA & DTCP ప్రాజెక్ట్స్ అన్ని డెవలప్‌మెంట్స్, లోన్స్‌తో విజయవాడ, సాగర్, శ్రీశైలం హైవేలలో ప్లాట్లు. Ph: 9154102338

గజం 2500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజి, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా|| గోల్డ్ కలదు. సంప్ర|| 75695 87521.

JOBS

Wanted Experienced Workers For a Retail Medical Shop at Kothagudem. Good Salary will be paid. Contact: 9392409911.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు|| ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో|| Hyd. 8317512135.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 17K. ✆ 85209 80099, 85208 74499.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96405 28899, 96406 48899.


ఖమ్మం, ఇల్లెందు 'X' రోడ్, సమత నర్సింగ్ హోమ్ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర (9AM To 5 PM), Cell: 6309889361.

నూతన Tata Life రోటరీనగర్‌కి అడ్వైజర్/ లీడర్లు కావాలి. కమీషన్ బేస్. ఉద్యోగులు, చిట్‌ఫండ్, రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ వారు సంప్ర. ఫుల్ టైం/పార్ట్ టైం. 9032224561.

ప్రకటన చిన్నదైనా స్పందన అతి వేగం ఈనాడు క్లాసిఫైడ్స్

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వేళ్లూనుకున్న నిర్లక్ష్యం



రెండేళ్ల క్రితం హరితహారంలో భాగంగా కొనుగోలు చేసిన వివిధ రకాల మొక్కలను మధిర మున్సిపాలిటీ నర్సరీలోనే ఉంచారు. రూ.వేలు వెచ్చించి కొనుగోలు చేసిన బాదం, ఇతర రకాల మొక్కలను వీధుల వెంట నాటకుండా, ఇళ్లలో పంపిణీ చేయకుండా అలాగే వదిలేశారు. పాలిథిన్ సంచుల్లోనే ఉండిపోయిన ఆ మొక్కల వేళ్లు భూమిలోకి పాతుకుపోయాయి. మొక్కలు చెట్లుగా మారటంతో వాటిని పెకిలించే పరిస్థితీ లేదు. పర్యావరణ ఇంజినీరు సైదానాయక్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం తెచ్చిన మొక్కలు వినియోగించక పోవడంతో వాటి వేళ్లు పాతుకుపోయాయని, అందుకే వన మహోత్సవంలో వినియోగించుకోలేకపోయామన్నారు. – మధిర, న్యూస్‌టుడే

అచ్చం పక్షుల్లానే..!



ఈ చిత్రంలో నిజమైన పక్షుల్ని పోలిన ఇవి బొమ్మ పక్షులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని పర్యావరణ విద్యా కేంద్రంలో ఏర్పాటు చేసి ప్రతిమలు ఇవి.. అచ్చం నిజం పక్షులను పోలి ఉండటంతో చూపరులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ బొమ్మలు తయారు చేసిన శిల్పిని ప్రశంసించకుండా ఉండలేకపోతున్నారు.

- పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే

అరచేతిలో

ఓటరు జాబితా..!

తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీల్లోని వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను సిద్ధం చేసింది. దీనికోసం సెప్టెంబర్ 13న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించింది. సెప్టెంబర్ 28న తుది జాబితా విడుదలైంది. ఆ జాబితాను సామాన్యులకు సైతం అందుబాటులో ఉంచేలా వెబ్‌సైట్లో పొందుపర్చారు. అందులో మీ పేరుందో? లేదో? తెలుసుకోవడం తోపాటు, పంచాయతీ, వార్డుల వారీగా బాబితాను చూసి, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇందుకోసం మీరు గూగుల్‌లోకి వెళ్లి tsec.gov.in వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. అందులోకి వెళ్లగానే టీఎస్ఈసీ వెబ్‌సైట్‌తోపాటు, ఫైనల్ రోల్స్ జీపీ, వార్డు వైజ్ ఓటరు లిస్ట్ యాజ్ ఆన్ 28.09.2024 అనే మరో ఆప్షన్ కనిపిస్తాయి. రెండో ఆప్షన్‌ను ఎన్నుకొని అక్కడ మీ జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ వివరాలు నమోదు చేయగానే మీ గ్రామానికి సంబంధించిన ఓటరు జాబితా వార్డుల వారీగా క్షణాల్లో ప్రత్యక్షమవుతుంది. ఓటరు జాబితా తెలుగు, ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉంటుంది. అవసరమైతే భద్రపరచుకోవచ్చు.



tsec.gov.in ఓపెన్ చేయగానే కనిపించే రెండు ఆప్షన్లు ఇలా..



రెండో ఆప్షన్‌పై క్లిక్ చేసి, వివరాలు నమోదు చేయగానే ప్రత్యక్షమైన వార్డుల వారీ వివరాలు

- అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, న్యూస్‌టుడే

రాష్ట్ర జూనియర్ బాలికల

బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్ ఖమ్మం

బోనకల్లు, న్యూస్‌టుడే: రాష్ట్ర 69వ జూనియర్ బాలికల బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను ఖమ్మం జిల్లా జట్టు కైవసం చేసుకుంది. ఈ నెల 4 నుంచి 6 వరకు కామారెడ్డిలో నిర్వహించిన పోటీల్లో వరుసగా అయిదోసారి రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌ను ఖమ్మం జట్టు కైవసం చేసుకుంది. జట్టులో పది మంది క్రీడాకారులుండగా వారిలో 8మంది బోనకల్లు వారే కావటం విశేషం. జట్టు విజయంపై జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్, కార్యదర్శి శ్రీనివాసరావు, కోచ్ అమిరేశి లింగయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి హర్షం వ్యక్తం చేశారు.



ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందుకుంటున్న ఖమ్మం జిల్లా జట్టు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఈనాడు కథనానికి స్పందన

తిరుమలాయపాలెం, న్యూస్‌టుడే: మూత్రపిండ వ్యాధితో ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. జల్లేపల్లికి చెందిన దారా మన్సూర్, రమణ దంపతులు మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న విషయమై గత నెల 30న 'ఈనాడు'లో 'మాయదారి రోగం... పేద బతుకు ఆగం' శీర్షికన కథనం ప్రచురితమైంది. జింకలగూడేనికి చెందిన 'హాజీ సయ్యద్ మదార్‌సాబ్' ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మహ్మద్ ఇమామ్ బాధిత కుటుంబానికి ఆదివారం రూ.20 వేలు అందించారు. మన్సూర్ ఇద్దరు కుమార్తెల చదువుకు అయ్యే ఖర్చును కూడా తాను అందించేందుకు సిద్ధమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జల్లేపల్లి గ్రామపెద్దలు జగదీశ్, శ్రీను, కృష్ణారావు, వీరన్న, మదార్, సైదా తదితరులు పాల్గొన్నారు.



మన్సూర్‌కు నగదు అందిస్తున్న ఇమామ్ తదితరులు

చిరుప్రాయం.. మొక్కలే నేస్తం

చిన్నారి

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే

చిన్న వయసులోనే మొక్కలపై ప్రేమ పెంచుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అని ముందుకు సాగుతున్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించి ఎంతోమంది తోటి పిల్లలకే కాదు పెద్దలకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. కొత్తగూడేనికి చెందిన విశ్వామిత్ర చౌహాన్, సాత్విక్‌లపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...

పర్యావరణ మిత్రుడు

చుంచుపల్లి మండలం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన జయరాం నాయక్, అనూష దంపతుల కుమారుడు విశ్వామిత్ర చౌహాన్(5). స్థానికులు పర్యావరణ 'మిత్ర'గా పిలుచుకుంటారు. పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు తమ వారసుడని చెప్పుకున్నారంటే ఇతనికి మొక్కలంటే ఎంత ఇష్టమో ఇట్టే తెలిసిపోతుంది. నవభారత్ పాఠశాలలో యూకేజీ చదువుతున్న బుడతడు రెండేళ్ల వయసు నుంచే మొక్కలపై ఆసక్తి చూపేవాడని తల్లిదండ్రులు చెబుతారు. ఇంటితోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాలు, పాఠశాలల్లో మొక్కలు నాటి నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి ప్రశంసలు అందుకున్నాడు. మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు, కలెక్టర్లతో కలిసి మొక్కలు నాటాడు. తాను నాటిన మొక్కలకు లెక్కలు లేకపోయినా అనేక మంది ప్రముఖులతో ప్రశంసా పత్రాలు అందుకున్నాడు. తాజాగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌తో కలిసి మొక్క నాటి ప్రశంసలు అందుకున్నాడు.



కేసీఆర్ అభినందనలు అందుకుంటున్న విశ్వామిత్ర



మొక్క నాటుతున్న సాత్విక్

మొక్కలు పెంచడం వ్యాపకం

పట్టణానికి చెందిన సాత్విక్ మొక్కలు పెంచడం వ్యాపకంగా మార్చుకున్నాడు. ఇంట్లో పూల కుండీల దగ్గరి నుంచి ఖాళీ స్థలం కన్పిస్తే మొక్కలు నాటడం అలవాటు. తానే మొక్కలకు నీరు పోసి పరిరక్షిస్తుంటాడు. సింగరేణి పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఇతను రెండేళ్ల కిందటి నుంచి మొక్కలు నాటడం ప్రారంభించాడు. హరితహారం కార్యక్రమం విశిష్టతపై పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనలకు ఆకర్షితుడై మొక్కలు నాటుతున్నాడు. పూల, పండ్ల రకాలు నాటి సంరక్షిస్తున్నాడు. పాఠశాలలో ఇటీవల జరిగిన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో సైతం పాల్గొని ప్రశంసలు పొందాడు.

కాటేసిన కరెంటు.. ఇద్దరి దుర్మరణం

పూలు కోస్తు ఒకరు.. పంకా వేస్తూ మరొకరు

విద్యుత్తు వైర్లు ఇదరు బాలల ప్రాణాలు బలి తీసుకున్నాయి. బతుకమ్మ పూలు కోస్తుండగా చెట్టుకు వైర్లు తగిలి పదో తరగతి బాలుడు, పంకా స్విచ్ వేస్తుండగా విద్యుదుదాఘాతంలో ఐదో తరగతి బాలిక అసువులుబాసారు.



చరణ్‌తేజ్

ఖానాపురం హవేలి: 11 కేవీ విద్యుత్తు వైర్లు చెట్టుకు తగిలి విద్యుదాఘాతంతో పదో తరగతి విద్యార్థి చనిపోయిన సంఘటన రఘునాథపాలెం మండలం పాపటపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలోని ఓ ఇంట్లో నివసిస్తున్న మిట్టపల్లి వెంకన్న, ఉపేంద్రమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు చరణ్‌తేజ్(16) ఉన్నారు. చరణ్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఉదయం 8 గంటల సమయంలో బతుకమ్మ పూలు కోసేందుకు పక్కింటి మిద్దెపైకి వెళ్లాడు. టేకు చెట్టుకు పూలు కోస్తుండగా.. పక్కనే ఉన్న 11 కె.వి. విద్యుత్ తీగలు కొమ్మకు తగిలి బాలుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్ర గాయాలతో ప్రాణాలు వదిలి.. కింద పడిపోయాడు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదించడం చూపరులను కంటతడి పెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

పంకా వేస్తూ బాలిక..: గుండాల, న్యూస్‌టుడే: గుండాల మండలం వెన్నెలబైలుకు చెందిన ఇర్ప స్వప్న(12) ఆదివారం రాత్రి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. తండ్రి కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం. . ఫ్యాను వేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైంది. గమనించి తీగలను తొలగించినప్పటికీ స్పృహ కోల్పోయింది. 108 వాహనంలో గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యాధికారి మనీష్‌రెడ్డి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎస్సై రాజమౌళి కేసు నమోదు చేశారు. స్వప్న స్థానిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు..

కొణిజర్ల: తాటిచెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన సింగరాయపాలెంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన సురభి బాబు(53) అనే గీత కార్మికుడు తాటి చెట్టు కొమ్మలు(మట్టలు) కోసేందుకు ఎక్కి ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

జ్వరంతో గిరిజన మహిళ...

చర్ల, న్యూస్‌టుడే: ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర గ్రామానికి చెందిన కణితి గంగోత్రి(22) ఆదివారం జ్వరంతో మృతి చెందింది. మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆమెకు కుటుంబ సభ్యులు చర్లలోని గ్రామీణ వైద్యుడి వద్ద చికిత్స చేయించారు. చికిత్స పొందుతూ గంగోత్రి మృతి చెందింది.

అప్పుల బాధతో ఆత్మహత్య..?

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: చెరువులో పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన అశ్వారావుపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసు కథనం ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడానికి చెందిన రామిశెట్టి నాగేశ్వరరావు(60) ఇటీవల తన తమ్ముడి గ్రామమైన అశ్వారావుపేట మండలం ఊట్లపల్లికి వచ్చాడు. తమ్ముడితో ఈనెల 5న జంగారెడ్డిగూడెం వెళుతున్నానని చెప్పి మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. గ్రామ సమీపంలోని రాఘవయ్య చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. అప్పుల బాధ తాళలేకనే చనిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈమేరకు ఎస్సై యయాతి రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒంటరి జీవితాన్ని భరించలేక వ్యక్తి...

జూలూరుపాడు: జూలూరుపాడు ఉన్నత పాఠశాలలోని తరగతి గది వరండాలో ఓ వ్యక్తి పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. జూలూరుపాడు మండలం పాపకొల్లుకు చెందిన పావురాల వెంకటేశ్వర్లు(50) భార్య 2012లో మృతి చెందింది. అప్పటి నుంచి ఆయన తన సోదరుడి కుమారుడి వద్ద ఉంటున్నాడు. ఈ నేపథ్యంలోనే పలుమార్లు తన ఒంటరి జీవితాన్ని గుర్తు చేసుకుంటూ చనిపోవాలని ఉందని వాపోతుండేవాడు. శనివారం కొత్తగూడెంలోని తన సోదరుడి వద్దకు వెళ్తున్నట్లు ఇంటి నుంచి బయలు దేరి తిరిగి రాలేదు. మరుసటి రోజు ఉదయం జూలూరుపాడు ఉన్నత పాఠశాలలోని వరండాలో మృతి చెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న ఎస్సై రాణాప్రతాప్ వివరాలు సేకరించారు. పురుగు మందు తాగినట్లు గుర్తించారు. మృతుడి సోదరుడు మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికెన్ ధరలు వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008510764
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9652211356

(c) eenadu

భద్రాచలం

• భద్రాచలం • పినపాక • అశ్వారావుపేట

గిరిజన దర్బారుకు సకాలంలో రావాలి: పీఓ

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం ఐటీడీఏలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బారు ప్రారంభం అవుతుందని, సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ పీఓ రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు తమ సమస్యలను రాతపూర్వకంగా దరఖాస్తు చేయాలని వెల్లడించారు.

చీరల పంపిణీకి ఏర్పాట్లు: హ్యాండ్లూమ్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా సరఫరా అయిన చీరలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అందించాలని పీఓ రాహుల్ ఆదేశించారు. ఇందుకు మండలాల వారీగా ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలకు 1,80,642 చీరలు, 18 సంవత్సరాలు దాటిన గిరిజన మహిళలకు 1,48,263 చీరలను అందించాలన్నారు.

'విలీన సభను జయప్రదం చేయండి'

గుండాల, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20న జరిగే విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ ఏరియా కమిటీ అధ్యక్షుడు గడ్డం రమేష్ పేర్కొన్నారు. గుండాలలో ఆదివారం గోడపత్రికలు ఆవిష్కరించారు. నాయకులు నరి, సాయి, పాపయ్య, విజయరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
భద్రాచలం: 79950 67029
అశ్వారావుపేట: 80085 73696
పినపాక: 91212 29033

సమస్య: లక్ష్మీనగరం శ్మశానవాటిక సమస్య కారణంగా గ్రామస్థులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. **- స్థానికులు**

సమాధానం: ఇప్పటికే అందరినీ కార్యాలయానికి పిలిచి మాట్లాడాము. సరిహద్దుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాము.
- అశోక్‌కుమార్, తహసీల్దార్

– దుమ్ముగూడెం, న్యూస్‌టుడే

ఎంఈఓకు సన్మానం




ఎంఈఓ మంజులను సన్మానిస్తున్న ఆదివాసీ సంఘాలు

కరకగూడెం, న్యూస్‌టుడే: కరకగూడెం మండలంలో నూతన ఎంఈఓగా బాధ్యతలు తీసుకున్న మంజులను ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక తరుపున ఆదివారం కరకగూడెం మండల కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సాంబమూర్తి మాట్లాడుతూ... కరకగూడెం మండలంలో మొట్టమొదటిసారిగా ఆదివాసీ బిడ్డ ఎంఈఓగా ఎంపిక కావడం ఆదివాసీ సమాజంలో గర్వించదగ్గ విషయమన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులు సోలం రామారావు, కుమారస్వామి, తిరుమలరావు, చందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మూడు పంచాయతీలతోనే అశ్వారావుపేట పురపాలకం..!

అశ్వారావుపేట, న్యూస్‌టుడే



అశ్వారావుపేటను పురపాలకంగా మార్చేందుకు రంగం సిద్ధమౌతోంది. రెండు రోజుల కిందట డీపీఆర్ ప్రతిపాదనలు పట్టణాభివృద్ధి శాఖకు వెళ్లినట్లు సమాచారం. పూర్వపు పంచాయతీ అయిన అశ్వారావుపేట, పేరాయిగూడెం, గుర్రాలచెరువు పంచాయతీలు కలిపి నూతన పురపాలకంగా చేసేందుకు దస్త్రాన్ని సిద్ధం చేశారు. కొద్ది నెలల కిందట ఊట్లపల్లి, కేశప్పగూడెం, అల్లిగూడెం పంచాయతీలనూ అశ్వారావుపేట పురపాలికంలోకి తెచ్చేందుకు ప్రతిపాదించినా సాంకేతిక కారణాలు, ఆ గ్రామాలు అశ్వారావుపేటకు దూరంగా ఉండటంతో ఆ ప్రతిపాదనను విరమించారు. ప్రస్తుతం మూడు పంచాయతీల్లో జనాభా 32వేలు ఉండటంతో అధికారులు సైతం ఈ ప్రతిపాదనకు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. పురపాలిక ఏర్పాటుకు జనాభా, ఓటర్లు, ఆదాయ వ్యయాలు, భౌతిక వనరులు, పన్నులు తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు విజిలెన్సు బృందం మరో వారం రోజుల్లో అశ్వారావుపేటకు రానున్నట్లు సమాచారం. ఇప్పటికే కలెక్టర్ ఆమోదాన్ని పొంది పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ రాష్ట్ర కమిషనర్ వద్ద ఈ దస్త్రం ఉన్న నేపథ్యంలో ఈ అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

అశ్వారావుపేటలో ఈసారి మున్సిపల్ ఎన్నికలే ఉంటాయి: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట, పేరాయిగూడెం, గుర్రాలచెరువు మూడు పంచాయతీలతోనే పురపాలిక ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల ప్రతిపాదనల దస్త్రాలను రెండు రోజుల క్రితం అధికారులకు అందించాను. మున్సిపాలిటీ ఏర్పాటు అంశంపై పరిశీలనకు కొద్ది రోజుల్లో అశ్వారావుపేటకు విజిలెన్సు బృందం రానుంది. ఈసారి అశ్వారావుపేటకు పురపాలికంగానే ఎన్నికలు జరుగుతాయి.

★ అశ్వారావుపేట పంచాయతీలో 2011 లెక్కల ప్రకారం 13,304 మంది జనాభా ఉండగా తాజాగా 22366 మంది ఉన్నారు. గడచిన మూడేళ్ల ఆదాయం రూ.8.38 కోట్లు కాగా, ఖర్చు రూ.7.17 కోట్లుగా ఉంది.

★ గుర్రాలచెరువులో 2011 లెక్కల ప్రకారం జనాభా 896 కాగా ప్రస్తుతం 1248 ఉన్నట్లు నివేదిక ఇచ్చారు. ఆదాయం రూ.58 లక్షలు, వ్యయం రూ.52 లక్షలుగా పేర్కొన్నారు.

★ పేరాయిగూడెం పంచాయతీలో 2011లో 5,947 మంది జనాభా ఉండగా ప్రస్తుతం 8,082మంది ఉన్నారు. ఆదాయం రూ.3.10 కోట్లు, వ్యయం రూ.2.32 కోట్లుగా చూపారు. ఈ మూడు పంచాయతీలను విలీనం చేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని 2024 ఫిబ్రవరిలో కలెక్టర్ నివేదిక ఇచ్చారు. కొంతకాలంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అశ్వారావుపేటను మున్సిపాలిటీగా మార్చేందుకు విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అవి ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

ఎర్రమట్టి తరలింపుపై అధికారుల పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

ములకలపల్లి, న్యూస్‌టుడే: సీతారామ ప్రాజెక్టు కాలువ కట్టకు వినియోగించే ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తుండటంపై ఆదివారం 'ఎర్రమట్టిని కొల్లగొట్టి..!' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి నీటిపారుదల శాఖ అధికారులు స్పందించారు. డీఈ రాంబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎర్రమట్టి తోలకాలు చేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. మట్టితోలకాలపై నిఘా ఏర్పాటు చేయడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

'పేదల సమస్యలపై పోరాడేది సీపీఎం ఒక్కటే'

చంద్రుగొండ, న్యూస్‌టుడే: పేద ప్రజల సమస్యలపై పోరాడేది సీపీఎం ఒక్కటేనని పార్టీ చంద్రుగొండ మండల కార్యదర్శి అయిలూరి రామిరెడ్డి అన్నారు. గుర్రాయిగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గ్రామశాఖ కార్యదర్శిగా తూరుపాక శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. పార్టీ నాయకులు రాయి రాజా, సీత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గే కదా అని వదిలేస్తే.. అడవులు బుగ్గే..!



బొగ్గే కదా అని వదిలేస్తే అడవులు బుగ్గిపవుతాయని, దీనిపై నిఘా ఉంచినట్లు భద్రాచలం అటవీశాఖ అధికారులు తెలిపారు. తాజాగా ఆటోలో తరలిస్తున్న 11 బొగ్గు బస్తాలను భద్రాచలంలో పట్టుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కొందరు బృందంగా ఏర్పడి అడవిలో చెట్లను నరికి కాల్చి బొగ్గుగా మార్చి పట్టణంలోని పలు హోటళ్లకు, ఇతర అవసరాలకు సరఫరా చేస్తున్నట్లు ఆ శాఖ గుర్తించింది. బొగ్గును తరలిస్తున్న ఆటోను పట్టుకొని రూ. 7,900 జరిమానా విధించారు. అటవీ సంపదను కాల్చి బొగ్గుచేసి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డివిజన్ అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.

– భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే

ముగిసిన మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె

అశ్వాపురం, న్యూస్‌టుడే: మిట్టగూడెంలోని రథంగుట్ట వద్ద మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో పని చేసే కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం సాయంత్రం ముగిసింది. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్వహణ, తాగునీటి సరఫరా తిరిగి ప్రారంభమయ్యాయి. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, కాంట్రాక్టు కార్మికుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాయం నాగరాజు, బి.సతీశ్, ఉపాధ్యక్షులు ఇరపా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కల్లు గీత కార్మికులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం, జిల్లా బీసీ అధికారిణి ఇందిర

మణుగూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నిత్యం శ్రమించే కల్లు గీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మణుగూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ... అనేక మంది గౌడ కార్మికుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన కిట్లను ప్రభుత్వం అందజేస్తోందని, వృత్తిలో భాగంగా చెట్లు ఎక్కే సమయంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఈ కిట్లను అందజేస్తున్నామన్నారు. ఒక్కో కిట్టు విలువ రూ.12 వేలు ఉంటుందని, శిక్షణ పొందిన 75 మంది కార్మికులకు కిట్లను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అధికారిణి ఇందిర, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వీర్నాకి నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రైతులందరికీ రుణమాఫీ చేయాలి'

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి అన్నారు. స్థానిక రాజుపేట, ఎంపీ, శాంతినగర్ కాలనీల్లో ఆదివారం నిర్వహించిన శాఖ మహాసభల్లో ఆయన మాట్లాడారు. రైతులకు పూర్తి రుణమాఫీ జరగడం లేదన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలను ఏకం చేసి పోరాటాలే ఎజెండాగా పట్టణంలో శాఖా మహాసభలు జరుగుతున్నాయన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సీతాలక్ష్మి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పండుగ వేళ ప్రజల ఇబ్బందులు తొలగించండి

మణుగూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: దసరా పండుగ వేళ మిషన్ భగీరథ నీళ్ల రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. మణుగూరులోని లంకమల్లారంలో ఆదివారం నిర్వహించిన శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. గత నాలుగు నెలలుగా జీతాలు లేక మిషన్ భగీరథ కార్మికులు సమ్మె చేస్తున్న తరుణంలో మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందన్నారు. తాగడానికి నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అనంతరం లంకమల్లారం శాఖ నూతన కార్యదర్శిగా బొంతు రాజును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు లెనిన్ బాబు, సాంబశివరావు, ఉత్తమ్, బొల్లం రాజు, ఉప్పలయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తూరుబాకలో లోఓల్టేజీ సమస్య పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామ పరిధిలో తరచూ విద్యుత్తు సరఫరా నిలిచిపోతోందని, లోవోల్టేజి సమస్య ఉందని, వీటిని పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామంలో పార్టీ శాఖ మహాసభ బొల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. యలమంచి రవికుమార్ పార్టీ జెండా ఆవిష్కరించారు. శాఖ కార్యదర్శిగా బిల్లా ముత్యాలరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అడవి జంతువుల వేటకు ఏర్పాటుచేసిన తీగ స్వాధీనం

ములకలపల్లి, న్యూస్‌టుడే: వన్యప్రాణుల వేటకోసం వినియోగిస్తున్న ఇనుప తీగ, కర్రలను ఆదివారం అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ఎస్ఓ హరిప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మాధారం సెక్షన్ పరిధిలోని ఈదుల్లవాగు సమీపంలోని మిషన్ భగీరథ ఎయిర్ వాల్వు వద్ద అటవీ జంతువుల వేట కోసం ఇనుపతీగలను ఏర్పాటు చేశారన్న సమాచారంతో దాడులు నిర్వహించి ఇనుపతీగను, కర్రలను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు.

లలితా త్రిపురసుందరి అవతారంలో అమ్మవారు



అశ్వారావుపేటలో..



అన్నపురెడ్డిపల్లిలో..



కరకగూడెంలో..



పినపాక: అమ్మవారికి కుంకుమార్చన

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం సహస్ర కుంకుమార్చన, పుణ్యహవచనం, కుంకుమ పూజలు నిర్వహించారు. దీక్షా దంపతుల ప్రత్యేక పూజలతో వేదమంత్రోచ్చారణల నడుమ పూజాధికాలు సాగాయి.

దమ్మపేట: దేవీ నవరాత్రుల్లో భాగంగా శ్రీలలితా త్రిపురసుందరీదేవిగా అమ్మవారు భక్తులకు ఆదివారం దర్శనమిచ్చారు. శ్రీగాయత్రీ ఆశ్రమం, వడ్లగూడెం దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం, నాచారం జయలింగేశ్వరస్వామి ఆలయం, దమ్మపేట విశ్వేశ్వరాలయం, గణేశ్‌పాడు శ్రీవిజయదుర్గా ఆలయం, నాగుపల్లి శివాలయాలు, గ్రామాల్లోని నవరాత్రి మండపాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో కొలువుదీరిన అమ్మవార్లకు మహిళలు ఆదివారం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లిలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీధనలక్ష్మీ రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

మణుగూరు సాంస్కృతికం, పినపాక, కరకగూడెం, న్యూస్‌టుడే: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మణుగూరులోని పలు ఆలయాల్లో అమ్మవారు లలితా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సివిల్ ఆఫీస్ కనకదుర్గ ఆలయం, కోదండ రామాలయం, శ్రీ పంచముఖ వేదగాయత్రి మాత ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవారికి చామంతి పూలతో పుష్పార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

★ పినపాక మండలం పోతురెడ్డిపల్లిలో కొలువుదీరిన అమ్మవారు ఆదివారం భక్తులకు లలితా త్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చారు. మహిళలు బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. పీఠంలో కుంకుమార్చన నిర్వహించారు.

★ కరకగూడెం రామాలయంలో అమ్మవారికి లలిత త్రిపుర సుందరిగా అలంకారం చేశారు. ఆలయ కమిటీ వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

కనిపించని ప్రహరీ.. సమస్యల సవారీ

అశ్వాపురం, న్యూస్‌టుడే



ఎస్సీకాలనీలో ప్రహరీ లేని అంగన్‌వాడీ కేంద్రం

అశ్వాపురం ఎస్సీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలో దాదాపు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఇదే పరిస్థితి. ఎస్సీకాలనీలోని సుమారు 30 మంది పిల్లలకు ఈ అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పూర్వ ప్రాథమిక విద్యతోపాటు పోషకాహారం అందుతోంది. చుట్టూ ప్రహరీ లేకపోవడంతో చెత్తాచెదారం అంతా ఈ కేంద్రం వద్దనే వేస్తున్నారు. వాడుక నీరు ఇక్కడే నిల్వ ఉంటోంది. జంతువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. వర్షాకాలంలో అయితే ఇబ్బందులు చెప్పనలవి కాదు. చుట్టూ ప్రహరీ, సరిహద్దు వంటివి లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రం ప్రదేశం ఆక్రమణకు గురవుతోంది. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ వెంటనే ప్రహరీ ఏర్పాటు చేయాలని ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయమై సీడీపీఓ కె.రేవతిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. ప్రహరీలేని అంగన్‌వాడీ కేంద్రాలపై ఇటీవల కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపే యోచన చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ కింద కూడా ప్రహరీ వంటి పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అన్నపురెడ్డిపల్లి, న్యూస్‌టుడే: అన్నపురెడ్డిపల్లి జడ్పీ పాఠశాలలో 2001-02లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాఠశాలలో సమావేశమై తమ పాత జ్ఞాపకాలతో సందడి చేశారు. సహపంక్తి భోజనాలు చేసి తమ గురువులను ఘనంగా సన్మానించారు. అడపా వాసుదేవరావు, సుధాకర్, జగదీశ్, ప్రసాద్, చల్లా రాంబాబు, రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2010లో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 14 ఏళ్ల అనంతరం ఆదివారం భద్రాచలంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల చిన్నారులచే నిర్వహించిన నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు కామేశ్వరరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చర్ల, న్యూస్‌టుడే: చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2002-04లో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. 20 ఏళ్లకు కలుసుకున్న విద్యార్థులు కళాశాలలో తమ విద్యాభ్యాస జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సరదాగా గడిపారు. అధ్యాపకులు సుదర్శన్, తిరుపతి, వీరన్న, అమ్మిన శ్రీనివాసరాజు, మల్లెల శ్రీనివాస్, కృష్ణమోహన్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



అన్నపురెడ్డిపల్లి: వేదికపై పాఠశాల పూర్వవిద్యార్థులు



చర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

అందుబాటులో కంటి వైద్యసేవలు



సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కు తన డిప్యుటేషన్ ఆర్డర్ అందజేస్తున్న సంజీవరావు

మణుగూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మణుగూరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం నుంచి కంటివైద్య సేవలు అందుబాటులో ఉంటాయని నేత్ర వైద్యనిపుణులు సంజీవరావు తెలిపారు. ఆదివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ మజ్నేకర్‌ను కలిసి డిప్యుటేషన్ ఆర్డర్ అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొద్ది నెలల క్రితం బదిలీపై తాను కారేపల్లి వెళ్లడంతో ఇక్కడ ఆసుపత్రిలో కంటివైద్య సేవలు నిలిచాయని, ఉన్నతాధికారులు ఉత్తర్వుల మేరకు తిరిగి స్థానిక ఏరియా ఆసుపత్రికి తనను పంపించడం ఆనందంగా ఉందన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు నేరుగా ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్యసేవలు పొందాలని, అతిత్వరలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కూడా నిర్వహిస్తామన్నారు.

అనసూయమ్మకు న్యాయమూర్తి నివాళి

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలానికి చెందిన హైకోర్టు న్యాయవాది పూసల కృష్ణామాచారి, బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసాచారి తల్లి పూసల అనసూయమ్మ భౌతిక కాయాన్ని సందర్శించిన భద్రాచలం ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు నివాళి అర్పించారు. పట్టణంలో పలువురు ప్రముఖులు, న్యాయవాదులు శ్రద్ధాంజలి ఘటించారు. కోటా దేవదానం, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు

అన్నదాతల కృషి.. తప్పిన తిప్పలు

అశ్వాపురం, న్యూస్‌టుడే

గోదావరికి వరదలు వచ్చిన ప్రతిసారీ కుమ్మరిగూడెం ఎత్తిపోతలకు, రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు ఎత్తిపోతల ఇన్‌టేక్ వద్ద పెద్దఎత్తున మట్టి మేట వేసి ఇన్‌టేక్ అంతా పూడుకుపోయింది. ఈ ఎత్తిపోతల కింద ఉండే 3 వేల ఎకరాల ఆయకట్టు అంతా వివిధ ప్రభుత్వ పథకాల కింద కోల్పోవడంతో చివరకు 300 ఎకరాలు మాత్రమే రైతులకు మిగిలాయి. చివరకు వాటికి కూడా సాగు నీరందని పరిస్థితి ఏర్పడటంతో ఇక లాభం లేదనుకున్న రైతులు గోదావరి వరద కొంత తగ్గుముఖం పట్టడంతో రైతులే మట్టి తవ్వకం యంత్రాలతో సొంతంగా బాగు చేసుకున్నారు. పొలాలకు సాగునీరును పారించుకుంటున్నారు.

★ ఈ ఎత్తిపోతలకు దగ్గరే సీతారామ ప్రధాన కాలువ గోదావరితో అనుసంధానం జరుగుతుంది. సీతమ్మసాగర్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం కొనసాగుతోంది. సీతారామ ప్రధాన కాలువలోకి గోదావరి జలాలు రాకుండా, హెడ్ రెగ్యులేటర్ నిర్మాణానికి ఆటంకం కలుగకుండా గోదావరికి, సీతారామ ప్రధాన కాలువకు మధ్య అడ్డుగా పెద్ద మట్టి కట్టను నిర్మించారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు మట్టి కట్ట అంతా పూర్తిగా కొట్టుకుపోయింది. దగ్గరలోనే ఉన్న ఈ ఎత్తిపోతల ఇన్‌టేక్ వద్ద మేట వేసింది. ఇన్‌టేక్ పూడుకుపోయింది. దాదాపు 10 అడుగుల ఎత్తు వరకు ఇన్‌టేక్ వద్ద మట్టి మేట వేసింది. గతేడాది కూడా ఇలాగే జరిగింది. మంచి అదనులో పొలాలకు సాగు నీరందకుండా పోవడంతో రైతులు ఆ పూడికను తొలగించడానికి ఆనాడు పడ్డ కష్టాలు అంతా ఇంతా కాదు. ఎట్టకేలకు మట్టి అంతా తొలగించుకుని ఆయకట్టుకు సాగునీటిని అందించుకున్నారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి ఏర్పడింది.



కుమ్మరిగూడెం ఎత్తిపోతల ఇన్‌టేక్ వద్ద మేటవేసిన మట్టిని తొలగిస్తున్న యంత్రం

పంటలు ఎండిపోయే పరిస్థితి: కోడి చింపిరయ్య, ఎత్తిపోతల ఆయకట్టు రైతుల సంఘం అధ్యక్షుడు

గోదావరికి వరదలు వచ్చిన ప్రతిసారీ మాకు తిప్పలు తప్పడం లేదు. ఇప్పుడు మట్టి అంతా తొలగించి ఎత్తిపోతలను పునరుద్ధరించుకోవడానికి సుమారు రూ.50 వేలకు పైగా ఖర్చయ్యాయి. రైతులందరం కలిసి తలా కొంత వేసుకున్నాం. లేకపోతే మంచి అదనులో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.

పండగ పూటా.. పస్తులేనా..?

గిరిజన విద్యాలయాల చిరుద్యోగుల గోడు

భద్రాచలం, న్యూస్‌టుడే



ఐటీడీఏ వద్ద ధర్నా చేస్తున్న పొరుగుసేవల సిబ్బంది (పాత చిత్రం)

దసరా పూటైనా వేతన బకాయిలు చెల్లించాలని భద్రాచలం ఐటీడీఏ డీడీ పరిధిలోని చిరుద్యోగులు వేడుకుంటున్నారు. ఉన్నతాధికారులు దయ చూపకపోతే పండుగ పూటా పస్తులుండాల్సిందేనని వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించాలని ముక్త కంఠంతో వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఐటీడీఏ పరిధిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలు 280కి పైగా ఉన్నాయి. ఇందులో దాదాపు 25వేల మంది గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. ఆయా చోట్ల రెగ్యులర్ కాని చిరుద్యోగులు సేవలు అందిస్తున్నారు. వీరికి సకాలంలో వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నెలల తరబడి చేతిలో పైసలు పడకపోవడంతో కిరాణా దుకాణాలలో అప్పులు ఇచ్చేవారూ ముఖం చాటేస్తున్నారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు ఈ ఏడాది మే, జూన్‌కు సంబంధించిన వేతనం ఈ మధ్యనే ఖాతాల్లో జమ చేశారు. జులై నుంచి సెప్టెంబరు వరకు వేతనం ఎప్పుడు ఇస్తారో అంతుచిక్కడం లేదు.

హోదా / పోస్టుల సంఖ్య	దినసరి కార్మికులు	సీఆర్టీలు / అవుట్ సోర్సింగ్
పోస్టుల సంఖ్య	435	సీఆర్టీలు 206
		అవుట్ సోర్సింగ్ 93

14 నెలలకు పైగా..

పొరుగు సేవల సిబ్బంది పరిస్థితి మరీ దారుణంగా ఉంది. 14 నెలలకు పైగా వీరికి ఎలాంటి జీతభత్యాలు రావడం లేదు. అధికారులను ఎన్నిసార్లు అడిగినా ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని కాలం వెళ్లదీస్తున్నారు. ఇందులో కొందరికి 18 నెలలుగా వేతనాలు రావడం లేదు. ఈ అంశంపై వారు ఐటీడీఏ వద్ద నిరసన వ్యక్తం చేస్తునే ఉన్నారు. దినసరి కార్మికులకు సైతం రెండున్నర నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. మొత్తంగా 734 మందికి సుమారు రూ.5 కోట్ల వేతనాలను గిరిజన సంక్షేమశాఖ చెల్లించాల్సి ఉంది.

* ఈ పరిస్థితిపై 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. ఇంకా బడ్జెట్ రాలేదని, వచ్చిన వెంటనే చెల్లింపులు చేస్తామని డీడీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

(c) eenadu

కొత్తగూడెం

• కొత్తగూడెం • ఇల్లెందు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇల్లెందు 24 యూపీఎస్‌లో 1996-2003లో ఏడో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం సమావేశమయ్యారు. పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. మహేందర్, వెంకటేశ్, ప్రవీణ్, రాజ్యలక్ష్మి, సుజాత, స్రవంతి పాల్గొన్నారు.


లక్ష్మక్క సంతాప సభ

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్బంధంలోనూ వెన్ను చూపకుండా ప్రగతిశీల మహిళా సంఘాన్ని నిర్మించిన తొలితరం నాయకురాలు లక్ష్మక్క అని ఎన్డీ ఇల్లెందు మండల కార్యదర్శి నరసింహారావు అన్నారు. పీఓడబ్ల్యూ తొలితరం నాయకురాలు లక్ష్మక్క సంతాప సభను కొమరారంలో ఆదివారం నిర్వహించారు. కోటన్న, సంతు, పార్టీ గ్రామ కార్యదర్శి మోతీలాల్, మాలు, శ్రీను, ధర్మన్న, లక్ష్మయ్య, రాంబాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కొత్తగూడెం: 8008573723 పాల్వంచ: 9550076766 ఇల్లెందు: 9154846689

ఆసుపత్రి ఆవరణలో మందు పిచికారీ

స్పందనకు వందనం



లక్ష్మీదేవిపల్లి: రేగళ్ల పీహెచ్‌సీ ఆవరణలో గడ్డి పెరిగి విషపురుగులు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని 'ఈనాడు' 'మేమున్నాం.. మీతోడుగా' శీర్షిక ద్వారా వైద్యురాలు డా.స్వప్న పంచాయతీ అధికారులను కోరగా.. వెంటనే స్పందించిన కార్యదర్శి పుల్లారావు దవాఖానా చుట్టూ గడ్డి మందు పిచికారీ చేయించారు. మొక్కలను తొలగించారు.

మతోన్మాదాన్ని వ్యతిరేకించడమే ఏచూరికి నిజమైన నివాళి

సుజాతనగర్, న్యూస్‌టుడే: మతోన్మాదాన్ని వ్యతిరేకించడమే ఏచూరికి నిజమైన నివాళి అని సీపీఎం జాతీయ కమిటీ సభ్యులు వెంకట్ పేర్కొన్నారు. ఆదివారం సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భాజపా పాలనలో దేశం 50 ఏళ్లు వెనక్కి వెళ్లిందని, మోదీ ప్రభుత్వంలో ప్రైవేటీకరణ విధానాల కారణంగా పోస్టల్, రైల్వే, బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు. భాజపా ప్రభుత్వంలో అంబాని, ఆదానిరూ.7 లక్షల కోట్లను బ్యాంకులకు ఎగనామం పెట్టారన్నారు. దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టు పార్టీయేనన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా నాయకులు ధర్మ, మండల కార్యదర్శి వీర్ల రమేశ్, చిలక వెంకటనారాయణ, కాత్రాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



సీతంపేటలో మాట్లాడుతున్న బి.వెంకట్

కుటుంబ బాధ్యతలున్నా..

నాలుగు కొలువులు కైవసం

డీఎస్సీ ఎస్ఏలో టి.స్రవంతికి ఆరో ర్యాంకు

తరుణి

అతివలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదని నిరూపించారో ఓ ఇల్లాలు. పెళ్లై ఇద్దరు పిల్లలున్నప్పటికీ.. తల్లి సహకారం, భర్త ప్రోత్సాహంతో, పట్టుదలతో ఉన్నత చదువులు చదువుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమై ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. తాజాగా వెల్లడైన డీఎస్సీ-2024 ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ విభాగంలో భద్రాద్రి జిల్లా నుంచి 79.97 మార్కులతో 6వ ర్యాంకు సాధించడం విశేషం.

కొత్తగూడెం కలెక్టరేట్, చుంచుపల్లి, న్యూస్‌టుడే

చుంచుపల్లి మండలం బాబు క్యాంప్‌బస్తీకి చెందిన తేలిక సత్యనారాయణ సింగరేణి ఉద్యోగి. 5వ షాఫ్ట్ గనిలో జనరల్ మజ్దూర్‌గా పని చేశారు. రెండు కిడ్నీలు పాడవడంతో భార్య పద్మ 2012లో ఒక కిడ్నీ దానం చేశారు. అయినా దురదృష్టవశాత్తు రెండేళ్లకే సత్యనారాయణ మృతి చెందాడు. ఆయన కుమార్తె స్రవంతికి వివాహమైంది. భర్త జంజిరాల వెంకటేశ్వర్లు ఖమ్మంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడు. వీరికి ఇద్దరు పిల్లలు.. చరణ్ సాయి తేజ (12), చిన్నబ్బాయి శివదర్శ్ (10). స్రవంతి చదువులో ఎప్పుడూ ముందుండే వారు. సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదువుకున్నారు. స్థానిక మార్గదర్శి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ప్రియదర్శిని కళాశాలలో డిగ్రీ పూర్తిచేశారు. హైదరాబాద్‌లో ఎమ్మెస్సీ బయోకెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేషన్‌ను 2009లో పూర్తి చేశారు. ఆమె ప్రతిభను గుర్తించిన భర్త వెంకటేశ్వరు 2014లో టీటీసీ, 2019 బీఈడీ చదివించారు. ఆ తర్వాత తల్లి, అత్తామామలు పిల్లల బాగోగులు చూసుకోగా.. కుటుంబ ప్రోత్సాహంతో స్రవంతి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు.



భర్త వెంకటేశ్వర్లు, కుమారులతో డీఎస్సీ విజేత తేలిక స్రవంతి

సాధించిన విజయాలిలా...

2022లో గురుకుల ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యారు. 2023లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ప్రత్యేకాధికారిగా ఉద్యోగ విజయం సాధించారు. పినపాక మండల కేంద్రంలోని కేజీబీవీ ఎస్‌వోగా బాధ్యతలు చేపట్టి ఏడాది పనిచేశారు. ఆ తర్వాత గురుకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. టీజీటీ బయోసైన్స్ విభాగంలో వరంగల్ జోన్-4లో 9వ ర్యాంకు సాధించారు. వైరా మండలంలోని రెబ్బవరం బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరి అక్కడే పనిచేస్తున్నారు. తాజాగా వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో ఎస్ఏ బయో సైన్స్ విభాగంలో ఏకంగా ఆరో ర్యాంకులో నిలిచారు.

కుటుంబం సహకారంతోనే విజయం

"వరుస ఉద్యోగాల విజయం కేవలం నా సొంతం కాదు. నన్నెంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులు, ఇంతగా ప్రోత్సహించిన తన భర్త, తనకు పూర్తి సహకారం అందించి పిల్లల్ని కంటికి రెప్పలా చూసుకునే అత్తామామలది. ఉన్నత విద్య, ఉద్యోగ సన్నద్ధతను పట్టుదలతో కొనసాగించాను. పక్కా ప్రణాళిక, శ్రమతో సాధించలేనిది ఏదీ లేదు' అని స్రవంతి 'న్యూస్‌టుడే'తో అన్నారు.

భక్తి గీతాల సంగీత విభావరి

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొత్తగూడెం పట్టణంలోని భజనమందిర్‌రోడ్‌లో ఉన్న వేద విద్యా పరిషత్‌లో నవరాత్రుల సందర్భంగా ఆదివారం భక్తి గీతాల సంగీత విభావరి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత ఉపాధ్యాయురాలు వెంకట పద్మావతి శిష్య బృందం భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ ధర్మకర్త వెంకట సత్యనారాయణమూర్తి, ప్రధాన పూజారి సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



భక్తి గీతాలు ఆలపిస్తున్న చిన్నారులు

'కార్మిక హక్కులను కాపాడేది ఏఐటీయూసీ'

పాల్వంచ, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను ఏఐటీయూసీ కాపాడుతోందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. పాల్వంచ పట్టణంలో సీపీఐ కార్యాలయంలో ఆదివారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సంఘంలో చేరారు. వీరికి మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం పోరాటం చేస్తామన్నారు. ఏఐకేఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ నాయకులు వెంకటరావు, గిరి, కృష్ణ, సరోజిని, రాజ్యలక్ష్మి, వెంకటరమణ, శ్రీదేవి, రాధ, రాణి, నాగమణి, శాంత, సుమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరాటి ప్రసాద్

బతుకమ్మ వేడుకలు

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు ఆడిపాడారు. పుర అధ్యక్షుడు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు దంపతులు, మహిళలు పాల్గొన్నారు.

టేకులపల్లి: టేకులపల్లి ప్రాంగణం ప్రాంతం, బోడు రోడ్డు మహిళలు ఒకే రంగు చీరలు ధరించి బతుకమ్మలను తీసుకొచ్చి నృత్యాలతో బతుకమ్మ ఆడారు. కోదండ రామాలయం ఎదురుగా ఉన్న వాగులో నిమజ్జనం చేశారు.



ఇల్లెందులో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు, మహిళలు

కాలినడక.. ట్రాక్టర్‌పై గంగ్రబంధంలో కూనంనేని పర్యటన

లక్ష్మీదేవిపల్లి, న్యూస్‌టుడే: లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతకుంట పంచాయతీ గంగ్రబంధం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పర్యటించారు. ఇటీవలే మృతి చెందిన మాజీ సర్పంచి తాటి రాధమ్మ భర్త సీనియర్ సీపీఐ నాయకుడు తాటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంస్మరణ సభలో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని తెలిపారు. రహదారి సౌకర్యం లేని సౌకర్యం లేని ఆ గ్రామానికి మొదట రెండు కిలోమీటర్ల కాలినడకన, మరో రెండు కిలోమీటర్లు ట్రాక్టర్‌పై ఎమ్మెల్యే ప్రయాణించారు. గంగ్రబంధం గ్రామం గత పాలకుల నిర్లక్ష్యంగా అభివృద్ధిలో తిరోగమిస్తుందన్నారు. కిన్నెరసాని రెండు వాగుల మధ్య గ్రామం ఉండటంతో ఏటా ముంపునకు గురవుతుందన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి గ్రామాన్ని చింతకుంటకు సమీపంలోకి తరలించేందుకు చర్యలు చేపడతానన్నారు. అప్పటి వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, లక్ష్మీపతి, జలీల్‌పాషా, కంటెం సత్యనారాయణ, రాంబాబు, రాజబాబు పాల్గొన్నారు.



మఫ్టీలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

కొత్తగూడెం నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో అంతరాయాలు సృష్టిస్తున్న ఆకతాయిలపై ట్రాఫిక్ పోలీసులు దృష్టిసారించారు. వారిని గుర్తించేందుకు మఫ్టీలో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనాలపై చక్కర్లు కొడుతూ బుల్లెట్ వాహనాలపై షాట్స్ వేస్తూ విపరీతమైన శబ్దాలతో ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న వారిని గుర్తించారు. ట్రాఫిక్ ఎస్సై నరేశ్ నేతృత్వంలో పలు చోట్ల తనిఖీలు నిర్వహించి ఎనిమిది వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. వికృత శబ్దాలు వచ్చేలా ఏర్పాటు చేసిన సైలెన్సర్లను ధ్వంసం చేయించారు.

'వర్గీకరణలో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం'

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తాత్సారం ప్రదర్శిస్తూ మాదిగలకు అన్యాయం చేస్తోందని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు కాంపాటి నరేశ్ ఆరోపించారు. ఇల్లెందులో ఆదివారం మాట్లాడారు. తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ధ్రువపత్రాల పరిశీలనకు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను పిలవటం వల్ల మాదిగ ఉపకులాలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

'మానవాళికి దిక్సూచి మార్క్సిజం'

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రపంచ మానవాళికి మార్క్సిజం దిక్సూచిగా నిలుస్తుందని సీపీఎం రాష్ట్ర నాయకుడు పి.సోమయ్య తెలిపారు. ఇల్లెందులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీశాఖ మహాసభలో మాట్లాడారు. అబ్దుల్‌నబీ, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మోహన్ రావు, జైబున్నీసా, ఖాదర్, సర్వన్‌కుమార్, సంధ్య, సుల్తానా పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతి

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణి ఒప్పంద కార్మికులకు దసరా పండగలోపు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ డిమాండ్ చేశారు. ఇల్లెందులో జీఎం జాన్ ఆనంద్‌కు వినతిపత్రాన్ని ఆదివారం అందజేశారు. కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని, ప్రతినెలా పదో తేదీలోగా చెల్లించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా బోనస్‌ను షరతులు లేకుండా అందరికీ చెల్లించాలని కోరారు. సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి అబ్బాస్, మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ పాల్గొన్నారు.

గిరిజన దర్బారుకు సకాలంలో రావాలి: పీఓ

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం ఐటీడీఏలో సోమవారం ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బారు ప్రారంభం అవుతుందని, సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ పీఓ రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు తమ సమస్యలను రాతపూర్వకంగా దరఖాస్తు చేయాలని వెల్లడించారు.

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు



కూలీలైన్ బస్తీలో..

కొత్తగూడెం కలెక్టరేట్, జూలూరుపాడు, న్యూస్‌టుడే: జూలూరుపాడు, వెంగన్నపాలెం, పాపకొల్లు, కాకర్ల, గుండెపూడి, రామచంద్రాపురం తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం లలితా త్రిపుర సుందరీదేవి రూపంలో దర్శనమిచ్చారు. కొత్తగూడెం పట్టణంలోని గణేష్ టెంపల్‌లో ఆదివారం 6వ రోజు శ్రీ కాత్యాయని అమ్మవారి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

టేకులపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని బోడు, కోయగూడెం, కోయగూడెంఓసీ, తెలగూరు, టేకులపల్లి కోదండ రామాలయం, బ్రహ్మంగారి వీధిలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారు శ్రీలలితా త్రిపుర సుందరిదేవిగా దర్శనమిచ్చారు.



జూలూరుపాడు మండలం కాకర్లలో..

హైకోర్టు తీర్పు అమలు చేయండి

టేకులపల్లి, న్యూస్‌టుడే: కోయగూడెం ఓసీ-2 నిర్వాసితులకు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం భూమి, నష్టపరిహారం, ఉద్యోగాలివ్వాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును హర్షిస్తూ టేకులపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. అటవీహక్కుల చట్టం-2006 ప్రకారం ఏ ప్రాజెక్ట్ వల్ల సాగుభూములు కోల్పోయిన గిరిజనులకు భూమికి బదులు భూమి, నష్టపరిహారం, ఉపాధి కల్పించాల్సి ఉన్నప్పటికీ నిర్వాసితులకు ఒక్కపైసా పరిహారం అందలేదని, ఉపాధి, పునరావాసం కల్పించలేదని మండిపడ్డారు. హైకోర్టు తీర్పును అమలుచేయకపోతే ఓసీ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు, వ్యకాస జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న నిర్వాసితులు

పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

పాల్వంచ, న్యూస్‌టుడే: పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరపకుండా కార్పొరేషన్ చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేశ్ అన్నారు. పాల్వంచలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధి ఉంటే పురపాలక ఎన్నికలు జరపాలన్నారు. గ్రేడ్-2 మున్సిపాలిటీకి కనీసం డంపింగ్ యార్డు సమస్య తీర్చడంలోనూ పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ల, వర్కర్ల సమస్య పరిష్కారంలోనూ జాప్యం చేస్తున్నారని విమర్శించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునరావు, నాయకులు ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్, వాసు, రాజేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎర్రా కామేశ్

'పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదాం'

కొత్తగూడెం సింగరేణి, న్యూస్‌టుడే: పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు. శేషగిరిభవన్‌లో మూడు పార్టీల సంయుక్త సమావేశం ఆదివారం ఏర్పాటైంది. పాలస్తీనా ప్రజలపై మారణ హోమం రోజురోజుకూ తీవ్రతరం అవుతోందన్నారు. ఏడాదిగా వందలాది మంది పాలస్తీనా ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఎంఎల్ పార్టీ చంద్రన్న వర్గం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు సతీష్, న్యూడెమోక్రసీ నాయకుడు గౌని నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశమైన వామపక్ష నాయకులు

'కాంగ్రెస్ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయింది'

కొత్తగూడెం పట్టణం, సుజాతనగర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ స్టీవెన్ లాజరస్ లాంటి మంచి కార్యకర్తను కోల్పోయిందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ విచారం వ్యక్తం చేశారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన స్టీవెన్ సంస్మరణ సభ పోస్టాఫీస్ ఏరియాలో ఆదివారం జరిగింది. స్టీవెన్ చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి అర్పించారు. స్టీవెన్ కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గిద్ల పరంజ్యోతిరావు, గుగులోతు కృష్ణ, సుధాకర్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ✦ సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కీసర మాలకొండారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ నివాళి అర్పించారు. మాలకొండారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్డం తులసిరెడ్డి, రమణారెడ్డిని వేణురెడ్డి, కృష్ణరెడ్డి, నర్సింహారావు, మురళి, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేలపగడ్డలో మాలకొండారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఉపాధ్యాయులపై బదిలీ వేటు

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: రెండు నెలల క్రితం జరిగిన బదిలీల్లో నిబంధనలు ఉల్లంఘించిన మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులు సంజాయిషీ ఇచ్చారు. ఇల్లెందు మండలం ఏపీఎస్ చెన్నెంగలగడ్డ నుంచి ఒకరిని కవాడిగుండ్లకు, మరొకరిని ఏజీహెచ్ఎస్ అనంతారానికి ఈనెల 4వ తేదీతో బదిలీ చేస్తూ ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పి.మణెమ్మ ఉత్తర్వులు వెలువరించారు.

మలుపులు.. ప్రమాద పిలుపులు..!

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే

రహదారి ప్రమాదాలు అధికార యంత్రాంగాన్ని కలవరపెడుతున్నాయి. ఎక్కువగా ద్విచక్రవాహనదారులే ప్రమాదాలకు గురవుతుండటం గమనార్హం. ఇల్లెందు నుంచి కారేపల్లి మార్గంలో ఇటీవల రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్రవాహనదారుల వేగానికి హద్దు లేకపోగా.. మలుపులు వాటికి తోడై ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఈనేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ సూచనలతో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను నేతృత్వంలో స్థానిక తహసీల్దారు, ఎంపీడీఓ, పీఆర్, ఆర్అండ్‌బీ, హైవే అధికారులతో కమిటీని నియమించారు.

రెండు రోజుల క్రితం పరిశీలన

ఇల్లెందు నుంచి టేకులపల్లి మీదుగా కొత్తగూడెం మార్గంలో ప్రమాదకరంగా మారిన మలుపులను రెండు రోజుల క్రితం డీఎస్పీ చంద్రభాను, ఇల్లెందు, టేకులపల్లి సీఐలు సత్యనారాయణ, సురేశ్, ఆర్అండ్‌బీ, హైవే అధికారులు పరిశీలించారు. ఇల్లెందు నుంచి మహబూబాబాద్ మార్గంలో కోటిలింగాల వద్ద, ఇల్లెందు నుంచి గుండాల మార్గంలో కొమరారం వరకు ఉన్న మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాలను గమనించారు.



ఇల్లెందు- కొత్తగూడెం మార్గంలో మలుపులను పరిశీలిస్తున్న డీఎస్పీ చంద్రభాను తదితరులు (పాతచిత్రం)

రోడ్డు ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారులతో కలిసి అధ్యయనం చేస్తున్నాం. రహదారులు ప్రమాద రహితంగా ఉండేలా తీసుకోవాల్సిన చర్యల గురించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– చంద్రభాను, డీఎస్పీ, ఇల్లెందు

రహదారులపైకి పశువులను వదిలి పెట్టొద్దు: ఎస్సై

జూలూరుపాడు, న్యూస్‌టుడే: రహదారులపైకి యజమానులు పశువులను వదిలిపెట్టొద్దని జూలూరుపాడు ఎస్సై రాణాప్రతాప్ సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తల్లాడ-కొత్తగూడెం ప్రధాన రహదారిలో వినోభానగర్, వెంగన్నపాలెం, పడమటి నర్సాపురం, మాచనినేనిపేటతండా, కొమ్ముగూడెం గ్రామాల రైతులు తమ పశువులను రాత్రి వేళ వదిలి వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. మండలంలోని చంద్రుగొండ క్రాస్‌రోడ్, పాపకొల్లు క్రాస్‌రోడ్ ప్రాంతాలు పశువుల సంచారం అధికంగా ఉన్నట్లు తెలిపారు. రాత్రి వేళ పశువులు సంచరించకుండా వాటి యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రహదారి ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కామేపల్లి, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన పండితాపురం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఒడ్డుగూడెనికి చెందిన తేనె నాగయ్య పరిస్థితి విషమంగా ఉంది. గుగులోత్ రవికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

దాడి ఘటనలో..

ఇల్లెందు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సంజయ్‌నగర్‌కు చెందిన కందుకూరి శివకుమార్‌తో చిన్నబోయిన వీరబాబు ఈ నెల 30న ఘర్షణపడ్డారు. ఘర్షణలో శివకుమార్ తలకు తీవ్ర గాయమవటంతో చికిత్స పొందుతున్నారు. బాధితుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు.

రాయితీ గ్యాస్ పక్కదారి..!

కనిపించని కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు

ఇల్లెందు, టేకులపల్లి మండలాల పరిధిలో సుమారు 200కు పైగా రెస్టారెంట్లు, హోటళ్లు, టీ, ఇతర తినుబండారాల దుకాణాలు ఉన్నాయి. వీటిలో కమర్షియల్ సిలిండర్లు వినియోగించాల్సి ఉన్నా.. 90 శాతం దుకాణాల్లో డొమెస్టిక్ సిలిండర్లనే ఉపయోగిస్తున్నారు. డెలివరీ బాయ్స్ కూడా వినియోగదారుల సర్వీసు, ఫోన్ నంబర్ తెలుసుకుని వారి పేరిట డొమెస్టిక్ సిలిండర్లను బుక్ చేసి హోటళ్లు, రెస్టారెంట్లకు అందజేస్తూ ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారు.

వంటింట్లో ఉండాల్సిన గృహవినియోగ గ్యాస్ సిలిండర్ వ్యాపార సముదాయాల్లో దర్శనమిస్తోంది. రాష్ట్రానికి రాయితీతో కేంద్ర ప్రభుత్వం అందజేసే సిలిండర్లను గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు.. ప్రైవేటు వ్యక్తులు, వ్యాపార వర్గాలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరు చిన్న సిలిండర్‌లోకి గ్యాస్‌ను నింపి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు.

– టేకులపల్లి, న్యూస్‌టుడే

వాటినే ఎందుకంటే..?

బహిరంగ విపణిలో 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.842 ఉంది. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,967 ఉంది. దుకాణాలకు నెలకు కనీసం నాలుగు సిలిండర్లు అవసరమవుతుంటాయి. డొమెస్టిక్ సిలిండర్ల వాడకంతో రూ.3,600 నుంచి రూ.4వేల ఖర్చుతో పనులు పూర్తవుతాయి. కమర్షియల్ సిలిండర్ కొనుగోలు చేయాలంటే రూ.8వేల వరకు ఖర్చవుతోంది. సగానికి పైగా ఖర్చు ఆదా చేసుకునే అవకాశం ఉండటంతో డొమెస్టిక్ సిలిండర్లనే వినియోగిస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా..

గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఒక్కో డొమెస్టిక్ సిలిండర్‌ను రూ.842కు విక్రయిస్తున్నారు. నిర్వాహకులకు ఒక్కో సిలిండర్‌కు రూ.65 కమీషన్ లభిస్తోంది. గ్యాస్ ఏజెన్సీ కేంద్రం నుంచి ఐదు కిలోమీటర్ల పరిధి వరకు ఉచితంగా గ్యాస్ డెలివరీ చేయాల్సి ఉంటుంది. 5కి.మీ. దాటిన తర్వాత రూ.15 రవాణా ఛార్జీల కింద తీసుకుని గ్యాస్ సిలిండర్ అందజేయాలి. ఇల్లెందు పట్టణంలో గ్యాస్ డెలివరీ చేసినందుకు రూ.20 నుంచి రూ.30, టేకులపల్లి మండలంలో రూ.50 నుంచి రూ.60 వరకు తీసుకుంటూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.

దుకాణాల్లో కమర్షియల్ సిలిండర్లు కాకుండా డొమెస్టిక్ సిలిండర్లను వాడినట్లయితే కఠినంగా వ్యవహరిస్తాం. ఇటీవల ఇల్లెందు పట్టణంలోని రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్ వినియోగిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేశాం.

– గుర్రం ప్రభాకర్, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు, ఇల్లెందు

ప్రభుత్వ ఖజానాపై భారం

వినియోగదారులకు రూ.500కే గ్యాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. రాయితీ గ్యాస్ వినియోగంపైనే వ్యాపార వర్గాలు దృష్టి సారిస్తున్నాయి. అందుకే రాయితీ గ్యాస్ పక్కదారి పడుతోంది. ప్రభుత్వ ఖజానాపై భారం పడటంతో పాటు ఇంధన వనరులు దుర్వినియోగమవుతున్నాయి. ఇల్లెందులోని రెండు గ్యాస్ ఏజెన్సీల పరిధిలో మొత్తం 39వేల హెచ్‌పీ గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నాయి.

(c) eenadu